# నిజంలాంటి కథ

## నందం రామారావు

*జీవితానికి భద్రతలేని పరిస్థితుల్లో ఏ జీవితాన్ని పరిశీలించినా నిజంలాంటి కథలో, కథలాంటి నిజాలో వుండక తప్పవు. అందులో యిదీ వొకటి.*



"దయచేసి నన్ను ఇబ్బంది పెట్టక మీరు వెళ్ళిరండి" అన్నాను.

"అదేం కుదరదు. చాలా కాలానికి అందరం కలిశాం. అంచేత...."

"ఈ రాత్రికి పండుగ చేసుకోక తప్పదు."

"ఆ పండుగతో పాటు "కలిశం" ఎత్తక తప్పదు."

"కలిశమా ?" అన్నాను అర్థంగాక.

"అదే బ్రదర్ ! మన భాషలో కలిశమంటే- మందని."

అందరూ నవ్వారు.

సీరియస్‌గా రాసుకుంటున్న నాకు ఫోన్ మ్రోగడంతో వెళ్ళి అందుకుని—

"నేను రామారావుని మాట్లాడుతున్నాను." అన్నాను.

"తెలుసులేవోయ్. నువ్వెంటనే టి.బి.కి వొచ్చెయ్. ఆలస్యం చెయ్యకు." అంటూ

"మరి, మందు ప్రక్కన మగువ కూడా వుండాలిగదా."

"అదీ వుంటుంది."

"మరి గురువుగారే...."

"మీ రెన్నైనా చెప్పండి. నేను రాను." అన్నాను.

"నువ్వు రాకపోతే అసలు మేమెవ్వరం ఎంజాయ్ చెయ్యం. జస్ట్ మాతో వుండు చాలు. నీ పాతివ్రత్యానికేం భంగం రానివ్వం."

"నువ్వు గనుక రాకపోతే, కార్లో బలవంతంగా కూర్చోబెట్టవలసి వస్తుంది."

"ఐనా, ఈ రోజుల్లో కూడా నువ్విలా వుండడం ఏం బావుండలేదోయ్."

"మాతో వస్తే కథ రాయడానికేదైనా చక్కటి ప్లాట్ దొరుకుతుందేమో ఆలోచించు. ఎంతైనా రచయితవుగదా!"

మా వూళ్ళో, చిన్నతనంలో అందరం కలిసి చదువుకున్నాం. ఆ తర్వాత పై చదువులకు తలోదారి వెళ్ళిపోయి, జీవితాల్లో స్థిరపడిపోయి, తలోచోట వుంటూ అందరం కలుసుకోవాలని ఉత్తరాలు రాసుకుని, ఇదిగో, ఇప్పుడు, ఇక్కడ మా వూళ్ళోనే కలుసుకున్నాం.

* * *

మోహన్‌గాడు ఫోన్ పెట్టేశాడు.

ఐతే నేను వెళ్ళక తప్పదన్నమాట!

నేను వెళ్ళేసరికి అందరూ చాలా ఉత్సాహంగా వున్నారు.

వరండాలో చక్కగా క్రింద కార్పెట్లు పరిచి వున్నాయి.

వాటిమీద మోహన్, రంగడు, భాస్కరం, వేమన అందరూ కూర్చున్నారు. వారి కెదురుగా తాగడానికి విస్కీ సీసాలూ, బీర్ బాటిల్స్, తినడానికి కారం జీడిపప్పులూ, చిప్స్, వుడకేసిన గ్రుడ్లూ, చక్రాల్లా కోసిన వుల్లిపాయలూ, టమోటాలూ వున్నాయి.

వాళ్ళందరితోపాటు నేనూ కూర్చుని కబుర్లతో కాలక్షేపం చెయ్యగలను కానీ, ఇటువంటి పార్టీలంటే నాకు మొదటినుంచీ యిష్టంలేదు!

"అవున్రా! లోపల గదిలో కూర్చోక, ఇక్కడ ఈ వరండాలో కూర్చున్నారా? ఎవరైనా చూస్తే?" అన్నాను.

"చూస్తే ఏమికాదు. మనకున్న ధైర్యం వాళ్ళకు లేదని తలచుకుని గుండాగి చస్తారు."

"ఇక్కడి వాతావరణం హాయిగావుంది కదూ బ్రదర్.... ఏదీ ఒక్కసారి వర్ణించు...."

నేనేమీ మాట్లాడకుండా చుట్టూ పరికించి చూశాను.

అప్పుడే వెలుగు కరిగిపోతోంది. పడమటి దిశలో కృంగిపోతున్న సూర్యబింబం. వీక్కు తాగుతున్న ద్రవంలా ఎర్రగా వుంది. పూర్తిగా వెలుగూ, చీకటీ కాని ఆ సమయం వింతగా వుంది!

ఎప్పుడైనా అలా వూరు బయటకెళ్ళి చూస్తేనేగానీ ఆ అందం తెలిసిరాదు!

నేను జీడిపప్పు ముక్కలు తీసుకుని తింటూ వుండగా, రంగడు పేకలు తీసుకొచ్చి, అందర్నీ సరిగ్గా కూర్చోమని, ముక్కలు కలపసాగాడు.

సరిగ్గా ఆ సమయంలోనే గాజుల చప్పుడైతే తలెత్తి చూశాను.

గదిలో నుంచి ఓ అమ్మాయి పవిట కొంగు నిండుగా కప్పుకుని వొచ్చి సరాసరి నా ప్రక్కన కూర్చుంది. నే నప్పుడామెను పూర్తిగా గమనించడానికి అవకాశం లేకపోయింది!

మోహన్‌గాడు నా ప్రక్కగానే వున్నాడు. వేమన ముక్కలు పంచుతున్నాడు.

"ఈసారి జాక్‌పాట్ నేనే కొడతాను."

"జాక్‌పాట్ నువ్వేం కొట్టలేవ్ బ్రదర్. ఈసారి జోకర్ నాకే వొస్తుంది" అంటున్నాడు మోహన్.

నేను నా ముక్కలు తీసుకుంటూ—

"జోకర్‌లాటి ముక్క నీ ప్రక్కనుంటే యింకా నీకు జోకరెందుకోయ్" అన్నాను.

ఆ మాటకి అందరూ నవ్వారు!

అందరూ నవ్వుతుండగా ఆ అమ్మాయి నాకేసి చూసి సన్నగా నవ్వి వూరుకుంది.

"ఏదైనా గురువుగారు, గురువుగారే."


"ఐనా ఏం లాభం, మనతో కలవరుగా"

"అయ్యో! మాటల్లో మరచిపోయాం. ఇదిగో శకుంతలా! వీరే మా గురువుగారు ఇందాక నీకు చెప్పానే?"

అప్పుడు తలెత్తి చూశాను శకుంతలను!

శకుంతల నిండుగా నవ్వుతూ—

"నమస్కారం మీరు కథలు రాస్తారటగా. మీ కథలు కొన్ని పత్రికల్లో చది




రూ.25,000 విలువగల బహుమతులు!

5 ప్రథమ బహుమతులు




ఒక బుష్ రేడియో కేసెట్, ఒక కేసెట్ రేక్ ఆరు కేసెట్లు లేదా ఒక ఫిలిప్స్ స్టీరియో సెట్ మరియు ఆరు ఎల్, పి, లు.

15 ద్వితీయ బహుమతులు



ఒక ర్యాలీ (ఫ్యాన్) టేబుల్ ఫ్యాన్ లేదా ఒక (హీరో) బైసికిలు,

50 తృతీయ బహుమతులు



ఒక షార్ప్ పాకెట్ ట్రాన్సిస్టర్ లేదా ఆగ్ఫా కెమెరా లెదర్ కేసు మరియు అల్బమ్ తో సహా లేదా ఒక ఎవరెట్ ఆటోమాటిక్ ఐరన్

100 ప్రత్యేక బహుమతులు: ఒక క్రూసియర్ పెన్ సెట్ లేదా ఒక టేబుల్ లాంప్

గమనిక: తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, మరాఠీలలో ఎంట్రీలను ఈ పోటీకి పంపవచ్చును. ఈ 5 భాషలలో ప్రతి ఒక్క భాషకు–ఒక మొదటి బహుమతి, 3 ద్వితీయ బహుమతులు, 10 తృతీయ బహుమతులు, మరి 20 ప్రత్యేక బహుమతులు ఇవ్వదలచాము.

ఎంట్రీలకు ఆఖరుతేదీ—30 అక్టోబర్ 1978.

MCA-NR-52 Tel

వాను. ఐ లైక్ వెరీ మచ్. మిమ్మల్ని కలుసుకోవాలని నేనే పట్టుబట్టి, మిమ్మల్నిక్కడికి పిలిపించాను. వచ్చారు, చాలా థ్యాంక్స్!" అంది.

శకుంతల!

ఈ పేరంటే నాకు మొదటినుంచీ చాలా యిష్టం.

శకుంతల పేరును హీరోయిన్‌గా చేసి చాలా గొప్ప కథ రాయాలని నేను చాలా రోజులనుంచీ ప్రయత్నంలో వున్నాను. అయితే ఇప్పుడు, ఇక్కడ, ఈమె, శకుంతల పేరుతో ఈ రూపంలో నా కెదురుగా వుండడం నాకు బాధనిపించింది!

శకుంతల!

ఎంతందమైన పేరు.

నాచిన్నతనంలో మాయింటిప్రక్కన 'శకుంతల' అనే యువతి వుండేది. ఆమెది చాలాచాలా గొప్ప అందం. ఆమెను చూడ్డంకోసం జనం మా వీధిలో ఎగబడేవారు!

మల్లెపువ్వులా, గులాబీల పరిమళంలా, అప్పుడే కొన్న కొత్త స్నో సీసాలా మహా గొప్పగా వుండేది శకుంతల!

నా చిన్న వయస్సులో అందమంటే ఏమిటో తెలియకపోయినా, ఆమెను ఆరాధించాను.

అదిగో, అప్పటి నుంచీ శకుంతల పేరుతో కథ రాయాలని!

"రాగానే మీరు నా మీద పెద్ద "జోక్ వేశారు, నేను 'జోకర్' నని. అవున్లెండి. నిజంగా నేను జోకర్‌నే, పేక ముక్కలన్నింటికీ 'జోకర్' కలిసినట్టుగా, అందరి మగాళ్ళతో నేను కలసిపోతాననే గదా మీ అభిప్రాయం..? అంటూ అంతలోనే నవ్వేసింది శకుంతల.

ఈసారి నేను కొంచెం నొచ్చుకున్నమాట నిజం. ఆమెను అలా ఎందుకు అన్నానా! అని, ఐతే, నేనామెను ఆ వుద్దేశంతో అనలేదు! కేవలం సరదాకోసం అన్నానేగానీ, మరో వుద్దేశం నాలో లేదు.

"మీకు కష్టం కలిగితే ...."

నా మాట పూర్తికాక మునుపే-

"మీరు రచయితలు, మీరు ఎలా మాట్లాడినా నేను సంతోషిస్తాను. నేనిక్కడికొచ్చింది. మిమ్మల్ని సంతోషపెట్టడానికే గదా!" అంటూ మోహన్ చేతిని పటుకొని అవతలకు తీసుకెళ్ళింది.

వాడితో శకుంతల ఏం మాట్లాడిందో ఏమోగానీ, వాడొచ్చి - "గురువ్! శకుంతల నీతో మాట్లాడాలని వుబలాటపడుతోంది. అదిగో ఆ గదిలో నీకోసం చూస్తూ వుంటానన్నది. వెళ్ళిరా.. ఎంతసేపయినా ఫర్లేదు. మేం యిక్కడ పేకాడుతూ కూర్చుంటాం,. అనిపిస్తే చెప్పు.. శకుంతల నిన్ను కాదనదు...."

శకుంతల ఎందుకు కబురు చేసిందోగానీ నేను వెళ్ళక తప్పలేదు!

నేనా గదిలోకి వెళ్ళేసరికి, శకుంతల - "రండి" అంటూ మంచంమీద నుంచి లేచింది.

"కూర్చో" అంటూ నేనూ మంచం మీద కూర్చున్నాను, ఆ గదిలో ఏ కుర్చీ లేకపోవడంవల్ల.

శకుంతల వొచ్చి నా ప్రక్కనే కూర్చుని.

"మీరు అందర్లాటివారు కాదటగా?" అంది.

"అంటే....?"

"అదే....మీరు...." అంటూ ఫక్కున నవ్వేసింది.

నా చేతిని తన చేతిలోకి తీసుకుని నిమరసాగింది.

నేను విడిపించుకోవాలని చూసినా, శకుంతల నాచేతిని గట్టిగా పట్టుకుని మాట్లాడసాగింది-

"నాకు కథలంటే మొదటినుంచీయిష్టం. మీ కథలు - వయసు, బుద్ధి గొప్పగా రాశారు. స్త్రీ జీవితాన్ని చక్కగా అవగహన చేసుకుని రాశారు."

శకుంతల అలా మాట్లాడుతూ, నాకళ్ళల్లోకి అదో మాదిరిగా చూడసాగింది, తన కాళ్ళతో నా కాళ్ళను తొక్కుతూ, నా జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి, దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకోబోయింది. ఆమె ప్రయత్నాన్ని వారించి.

"తప్పు. నా కిష్టంలేని పనులు చేసి నాకు అసహ్యం కలిగించకు!! అన్నాను.

"ఐతే, నేను మీకు నచ్చలేదా?"

"ఇక్కడ నచ్చడం ప్రధానంకాదు. ఇటువంటివి నా మనస్సుకు సరిపడవు. ఒక్క నిజం మాత్రం చెబుతాను. నువ్వు గొప్ప అందకత్తెవు. నీ అందాన్ని యింత నీచంగా అమ్ముకోవడం నేను సహించలేను. కొంతకాలం వరకూ నన్నీ బాధ వెంటాడుతూనే వుంటుంది."

"ఎందుకని?"

"నేను సౌందర్యాన్ని ఆరాధించే వ్యక్తిని గనక "

శకుంతల మాట్లాడలేదు!

ఆమె ముఖంలోకి చూశాను.

తల దించుకుని ముభావంగా వుండిపోయింది.

"శకుంతలా! నా వుద్దేశాలు నీకు ఆశ్చర్యంగా వుండొచ్చు. ఎవరి ఆశయాలు వారివి. నీకభ్యంతరం లేకపోతే నీగురించి తెలుసుకోవాలనుంది. చెప్పగలవా?" అన్నాను.

అప్పుడామె తలెత్తి నవ్వి.

"కథ రాస్తారా!" అన్నది.

రాష్ట్ర ప్రభుత్వం, విద్యుచ్ఛక్తి బోర్డు, రవాణా మరియు
పంచాయతీరాజ్ సంస్థల ఉద్యోగులకు

ఆప్కో FABRICS

నుంచి

ప్రత్యేక అవకాశం

ఇప్పుడు కొనుగోలుచేసి 10 సులభ వాయిదాలలో
చెల్లించండి!

ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పుడు తమ పండుగ వస్త్రాలను ఆప్కో షో రూమ్‌లు దేనిలోనైనా కొనుగోలు చేయవచ్చును. సమానమైన పది నెలల సరి వాయిదాలలో సులభంగా చెల్లించుటకు మరియు దీనికి అదనపు ఆకర్షణగా 10% రిబేటు అవకాశాన్ని ఆప్కో ఇస్తూంది.
ఈ పథకం 31 జనవరి 1979 వరకు మాత్రమే. అందువల్ల మీ షాపింగ్‌ను ఇప్పుడే ప్రారంభించి మీ పండుగ వేడుకలను ఆనందమయం చేసుకోండి.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ హాండ్‌లూమ్
వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
3-5-115, వీవర్స్ హౌస్, నారాయణగూడ,
హైదరాబాద్-500 029.

బంపర్ దీపావళి ఆఫర్

ఆగస్టు 1978 బహుమతులు గెలిచినవారు : హరియప కుమార్ సాహ భగాల్‌పూర్ మరియు తారాచంద్ జంజీర్ శికార్ (రాజ్)
ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు : వాచ్, కెమెరా, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్ ప్రెషర్‌కుక్కర్ (మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : సోని సూపర్ డీలక్స్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ అమ్మకం ధర 135/-. ఇది అమ్మకం అభివృద్ధి పథకం.

| | | |
|---|---|---|
| 10 | 15 | 8 |
| 9 | 11 | 13 |
| 14 | 7 | 12 |

నిబంధనలు : 1. తెల్ల కాగితంపై నమూనాలో ఇవ్వబడిన రీతిగా గళ్ళు గీసి 5 నుండి 16 వరకుగల అంకెలను ఒకసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 36 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. వివాదములు ఆలీఘర్ జ్యూరిస్ డిక్షన్‌లో మాత్రమే. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి.

సహాయమునకు 33

ఆఖరి పోస్టింగ్ తేదీ : 24-11-78

MAYUR TRADERS (AJS-36) ALIGARH-30

"అవును, మరీ బ్రతుకులోకి ఎలా విసిరివేయబడ్డానో తెలుసుకుని కథ రాస్తాను. అది నీ వల్ల జరిగితే సంతోషిస్తాను."

అంతవరకూ ఎంతో సరదాగా మాట్లాడిన శకుంతల-కొన్ని క్షణాలు మౌనంగా వుండి. ఆ తర్వాత ఇలా అన్నది —

"నా గత చరిత్రనూ, గడుస్తున్న చరిత్రను గురించీ నేను ఎప్పుడూ ఆలోచించలేదు! నా మనస్సులో ఈ రోజు ఎలా గడుస్తుందనేదే ప్రశ్న. నా వెనుక జీవితం నా నీడన బ్రతికే జనాభా చాలా వుంది - తల్లీ, తండ్రీ, భర్తా, చెల్లెళ్ళు. కారు ప్రమాదంలో కాళ్ళు విరిగిపోయి నడవలేని భర్త! వృద్ధాప్యంలో లేవలేని తల్లీ తండ్రీ, చెల్లెళ్ళ చదువులకు ఖర్చులు. ఇంటికి పెద్దదాన్ని గనుక అందరిబాధ్యతా వహించక తప్పలేదు! బాధ్యతైతే వుంది. వీళ్ళందరినీ ఎలా పోషించాలి? నేను ఎక్కువ చదువుకోలేదు. ఒక వేళ చదువుకున్నా వాళ్ళందర్నీ సుఖంగా పోషించేటంతటి ఆదాయం వుద్యోగంలో వస్తుందా? రాదు....అందుకే.... శకుంతల అంతవరకూ చెప్పి, ఆవులింత వొస్తుంటే ఆపు చేసుకోవడానికి ప్రయత్నించి, బద్ధకాన్ని పారద్రోలడానికి వొళ్ళంతా విరచుకుని, పవిట కొంగుతో ముఖం తుడుచుకుని, ఆ తర్వాత మళ్ళీ అన్నది.

"ఒకానొక రోజు, నా జీవితానికి "ఫుల్‌స్టాపనేది" లేకుండా "కామాలతోనే" గడపాలనుకుని ఒక వ్యక్తికి నన్ను నేను సమర్పించుకున్నాను. ఆ రాత్రి, ఆ ఒక్క రాత్రికే వంద రూపాయలు సంపాదించగలిగాను. ఆ వంద రూపాయలతో నా వాళ్ళకు కావలసిన సదుపాయాలు కొన్ని రోజులు చేశాను. ఆ తర్వాత మళ్ళీ మామూలే. మరోరోజు మరో వంద రూపాయల సంపాదన...."

శకుంతల చెబుతుంటే, ఆమెలో బాధ స్పష్టంగా కనిపిస్తోంది. రెండు కన్నీటి బొట్లు జారాయి. ఆమె మాట్లాడాలని ప్రయత్నించినా మాట్లాడలేకపోయింది.

శకుంతలను ఎలా ఓదార్చాలో నాకు తెలియకపోయినా- "వూరుకో" అని మాత్రం అనగలిగాను.

"ఇక్కడ మరో చిత్రమైన సంగతి చెప్పాలి. రచయితలు గనుక మీరు వూహించగలరు. నా కుటుంబాన్ని పోషించడానికే నేనీపని చెయ్యడంలేదు. ఇందులో నా స్వార్థంకూడా వుంది. ఈ స్వార్థం వెనుక- నా యౌవనం, నా కోరికలూ

నన్ను సీతిగా బ్రతకనివ్వడంలేదు! నా భర్త కుంటివాడు. ఆయనద్వారా నాకు సుఖంరాదు.

మరి నేనేం చెయ్యాలి? ఆ నాటి సీతలా వియోగాన్ని భరించాలా? భరించగలను. ఎంతకాలం భరించాలి? సీతకు శ్రీరాముడు వున్నాడు గనుక కొంతకాలం వియోగాన్ని భరించి, ఆ తర్వాత సుఖం పొందింది. నాకు భర్త వున్నాడు. కానీ, ఏం ప్రయోజనం? కుంటివాడు. ఎందుకూ పనికిరానివాడు. ఈ కోర్కెల నుంచి నేను శాశ్వతంగా దూరమవడానికి చచ్చిపోగలను. ఆ తర్వాత నా కుటుంబం ఏమవుతుంది? వారి నెవరు పోషిస్తారు?" శకుంతల ఆ పైన మాట్లాడలేకపోయింది.

"శకుంతలా యింక చెప్పకు. నీ పరిస్థితిని అర్థం చేసుకోగలను. నేను నీకు ఏ విధంగానూ సహాయపడకపోయినా, ఇదిగో నా సంతోషంకొద్దీ యిది నీకు యిస్తున్నాను. తీసుకో!" అంటూ కొంత డబ్బు తీసి యివ్వబోయాను.

"మీ దగ్గర వూరికే తీసుకుని, ఆ డబ్బును నా కుటుంబానికి ఖర్చుపెట్టలేను. నా మనస్సు అందుకు అంగీకరించదు. మీ సానుభూతి నాకు లభించింది. నాకంతే చాలు." అని అంటుంటే శకుంతల కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

ఈ సన్నివేశాన్ని భరించలేనట్టుగా అక్కడనుంచి లేచి-

"చాలా రాత్రయింది. మీరు కాసేపు పడుకోండి. నేను మళ్ళీ వస్తాను" అంటూ బయటకు వెళ్ళిపోయింది శకుంతల.

* * *

నే నాగదిలో పడుకున్నానేగానీ నిద్ర రావడం లేదు! నాకు సంతోషంగానూ, విచారంగానూ కూడా వుంది!

శకుంతల తన జీవితాన్ని చెప్పి, కథ రాయడానికి చక్కని ప్లాట్ యిచ్చింది. అందుకు శకుంతలకు కృతజ్ఞతలు.

ప్చ్! పాపం శకుంతల! ఆమె జీవితం ఎలా ఐపోయింది?

శకుంతల జీవితాన్ని కథగా రాయాలి. ఈ దేశంలో ఎంతమంది ఆడపిల్లలు ఎన్ని రకాలుగా బ్రతుకులను గడుపుకుంటూ వొస్తున్నారో రాయాలి.

ఎంత ఆలోచించినా కథను ఏ రకంగా ముగించాలో నాకు అర్థం కాలేదు. ఆలోచిస్తూనే కళ్ళుమూసుకున్నాను.

ఇంతలో చప్పుడై తేకళ్ళు తెరిచి చూశాను.

ఎదురుగా శకుంతల నవ్వుతూ కనిపించి.

"నిద్ర పోతున్నారా?" అన్నది.

"ఊహూ."

"ఐతే, నా కథనే రాయాలనుకుంటున్నారా! రాయండి. పత్రికలో నా కథను చదువుకుని సంతోషిస్తాను. ముగింపు ఎలా రాయాలనుకుంటున్నారు?"

"ఆలోచిస్తున్నాను."

"మీ కథకు ముగింపు నేను చెప్పనా!" అన్నది నవ్వుతూ.

"అంతకంటేనా!"

"మీలా కథలు రాయడం నాకొస్తే బాగానే వుండేది. పడుకోండి. నిద్రొస్తోందనుకుంటాను." అంటూ శకుంతల మళ్ళీ బయటకు వెళ్ళిపోయింది.

వాచీ చూశాను. రెండు గంటలు కావస్తోంది.

వళ్ళంతా చెమటపడితే "స్లాక్" తీసి, హాంగర్‌కు తగిలించి, ఫ్యాన్ వెంచి కళ్ళు మూసుకుని పడుకున్నాను.

హఠాత్తుగా మెలకువ వొస్తే లేచాను.

ఆ గదిలో నే నొక్కడినే వున్నాను.

లేచి, జీరోవాల్ట్ బల్బు దగ్గరకెళ్ళి టైమ్ చూసుకున్నాను.

తెల్లారి, ఐదుగంటలు కావస్తోంది. తలుపులు తీసి వరండాలోకి చూశాను. నా స్నేహితులందరూ ఆదమరచి నిద్ర పోతున్నారు. ఐతే, నాకెక్కడా శకుంతల కనిపించలేదు!

బహుశా, శకుంతలను పంపించేసి వుంటారు.

హాంగర్‌కున్న స్లాక్ తీసుకోబోతుండగా జేబులో ఏదో కాగితం కనిపించింది. తీసి, లైటువేసి చూశాను.

మీకు,

చెప్పకుండా వెళ్ళిపోతున్నాను.

చెప్పకుండా వెళ్ళిపోవడమే నాకుమంచి మార్గంగా తోచింది.

నా జీవితాన్ని, అందుకు నేను అనుసరిస్తున్న పద్ధతులను మీకు చెబితే, నామీద అంతులేని సానుభూతిని చూపించి, నాకు సహాయం చెయ్యాలనుకున్నారు. అందుకు మెనీ మెనీ థ్యాంక్స్!

ఐతే, రాత్రి మీకు పూర్తిగా అబద్ధం చెప్పాను.

అవును. ఆశ్చర్యపడకండి.

ఇప్పుడు నేను చెప్పేది మాత్రం నిజం!

నాకు పెళ్ళయి, భర్త వున్నాడని రాత్రి మీకు చెప్పాను. నాకసలు పెళ్ళే కాలేదు! బి.ఏ. మాత్రం పాసయ్యాను. ఎన్నోచోట్ల వుద్యోగం కోసం ప్రయత్నం చేశాను. ఎక్కడా వుద్యోగం దొరకలేదు!

కుటుంబాన్ని పోషించాలి.

తప్పదుగదా! ఎన్ని రోజులని యింట్లో అందరినీ పస్తులుంచాలి? అందుకే, కుటుంబాన్ని పోషించడానికి ఈ వృత్తిని అవలంబించాను.

ఇదీ ఒక రకంగా ఉద్యోగమేగదా? ఏమంటారు?

రాత్రి మీరు డబ్బిస్తే తీసుకోలేదు.

ఇప్పుడు మీ జేబులో నుంచి కొంత డబ్బు తీసుకెడుతున్నాను.

ఎందుకో తెలుసా!

మీకు కథ రాయడానికి కావలసిన సన్నివేశాన్ని సృష్టించి యిచ్చాను. దాంతో మీరు వుత్తేజితులైనారు.

మీరు కథ రాస్తారు. ఈ కథ ఏ పత్రికలో పడినా మీకు ఎలాగూ పారితోషికం వస్తుంది. ఆ పారితోషికాన్నే మీరు నాకు వుచితంగా యిచ్చారనుకోండి.

ఈ కథ ఏ పత్రికలో ప్రచురించబడుతుందో చూసి, చదివి సంతోషిస్తాను.

ఈ కథకు ఇదే ముగింపు!

సెలవ్

శకుంతల.


శ్రీ ధనలక్ష్మి
వెంకటేశ్వర ట్రేడర్స్

పోటీ నెం : 1

పెడన-521 366. కృష్ణాజిల్లా.
1 కూపను : 1 రూ. 10 కూపనులు : 8 రూ.
ఆఖరు తేదీ : 6-11--78 ఫలితం : 10-11-78

శ్రీ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుగారు నటించిన ఈ కింది చిత్రముల పూర్తి పేర్లను తెల్పి. (గెలవండి 1.116/-రు.)
ఆల్ కరెక్టుకు రూ. 816 ఒకతప్పుకు 300 రూ.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | బం | గా | రు | | | |
| 2 | భా | ర్యా | | | | × |
| 3 | ప | ల్లె | టూ | రి | | |
| 4 | అ | | | | | లు |
| 5 | ఆ | | | | | × |

పై గళ్ళలోని అసంపూర్తి 'చిత్రాల' పేర్లు కరెక్టుగా తెల్లకాగితంపై వ్రాసి క్రాస్ చేయని I. P. O ద్వారాగాని M. O కట్టిన రశీదు కానీ తప్పక జతపర్చి ఫలితం మరియు పోటీ నెం .2 కొరకు 0-40 పైసల స్టాంపులు పై అడ్రసుకి పంపండి. మేనేజిమెంటు వారిదే తుది నిర్ణయం.